క్లుప్తంగా

130 మందికి వైద్య పరీక్షలు



వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాస ఆర్టీసీ కాంప్లెక్సు వద్ద ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పలాస యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో 130 మందికి బీపీ, సుగర్ తదితర వైద్య పరీక్షలను డాక్టర్లు చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బొంపల్లి సునీల్‌వర్మ, కార్యవర్గ సభ్యులు మట్ట నాని, దుర్యోధన, కిరణ్‌కుమార్, గణేష్, కృష్ణారావు, కుమార్, నాగరాజు, రవికుమార్ పాల్గొన్నారు.

29న 'కవ్వం' పుస్తకావిష్కరణ

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని గణపతి రెసిడెన్సియల్‌లో ఈ నెల 29 తేదీ ఉదయం పది గంటలకు 'కవ్వం' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్నట్లు నిశితాసి కళం రచయిత వి.రాజారావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కళింగసీమ సాహిత్య సంస్థ ప్రచురణలు, కవితలు, గేయాలతో కూడుకున్న పస్తకావిష్కరణకు సాహితీవేత్తలు, కవులు, కళాకారులు హాజరు కావాలని కోరారు.

క్యాన్సర్ బాధితురాలికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

కవిటి: లండారపుట్టుగ పంచాయతీ కొత్తపుట్టుగ గ్రామానికి చెందిన నర్తు జయమ్మ కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుంది. ప్రస్తుతం శ్రీకాకుళం జెమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఈ విషయాన్ని తెలుసుకున్న అబ్దుల్ కలాం ఫౌండేషన్ సంస్థ ఉదారంగా స్పందించింది. బాధితురాలి ఇంటికి ఆదివారం వెళ్లి తమ సంస్థ తరపున వైద్యఖర్చుల కోసం పది వేల రూపాయలను అందించి మానవత్వాన్ని చాటుకన్నారు. ఆపదలో ఉన్న తమ కుటుంబం చూపిన అభిమానానికి బాధితురాలి భర్త గున్నయ్య కృతజ్ఞతలు తెలిలియజేశారు. కార్యక్రమంలో బల్ల కాంతారావు మాస్టారు పాల్గొన్నారు.

అగ్నికుల క్షత్రియుల సంఘ భవనానికి శంకుస్థాపన



పనులకు శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ

కవిటి: అగ్నికుల క్షత్రియుల సంక్షేమానికి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని శ్రీకాకుళం జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. ఈ మేరకు ఆదివారం కవిటిలో అగ్నికుల క్షత్రియ కల్యాణ మండపం వద్ద అదనపు భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. జిల్లా పరిషత్ నిధులు రూ.5 లక్షలను పనుల కోసం వెచ్చిస్తున్నట్టు కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ వెల్లడించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, బెందాళం జయ ప్రకాష్, వై.నీలయ్య, లక్ష్మణరావు, నీలాచలం, బి.రమణమూర్తి, జయరావు, బి.నాగు, కవిటి అగ్నికులక్షత్రియ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



ప్రజలతో మాట్లాడుతున్న చిట్టిబాబు

పలాస: గ్రామాలను అభివృద్ధి చేయడమే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పలాస పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు చెప్పారు. బ్రాహ్మణతర్లా గ్రామంలో గుడ్‌మార్నింగ్ కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. ఇందులో భాగంగా శివాలయం వీధిలోని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. వర్షాకాలంలో వీధులను శుభ్రంగా ఉంచుకోవాలని స్థానికులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు దంతం వైకుంతరావు, కర్ర గంగాధరరావు, కోరాడ నాగరాజు, పాందర శ్రీను పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలం

కంచిలి: కంచిలి పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన మూడు ద్విచక్ర వాహనాలకు సోమవారం ఉదయం 11 గంటలకు వేలం వేయనున్నట్లు ఎస్సై ఎస్.బాలరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు వెయ్యి రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని సూచించారు.

'స్థానిక' ఉపపోరులో..

వైఎస్సార్‌సీపీ హోరు

పలు పంచాయతీల్లో ఖాళీగా ఉన్న వార్డు సభ్యుల స్థానాలకు శనివారం జరిగిన ఉప ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులే విజయకేతనం ఎగురవేశారు. ఏకగ్రీవాలు, ఎన్నిక జరిగిన అన్నిస్థానాల్లో పార్టీ మద్దతు ఇచ్చినవారే విజేతలుగా నిలిచారు. ప్రతిపక్ష టీడీపీ మద్దతుతో అభ్యర్థులు కనీసం పోటీ చేయడానికి కూడా సాహసం చేయలేదు. తాజా విజయంతో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఆనందంలో ఉన్నాయి.

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో పది..



మాదిన ధనుంజయరావు (మండపల్లి)



రష్మిత దేవి ప్రధాన్ (ముండ్ల)



పూడి శాంతిలత (జగతి)



బెండి యతీశ్వరరావు (వరక)



పుల్లట రాజేష్, (ఆర్.భైరిపురం)



యెరుపుల నాగమ్మ (కీర్తిపురం)



సంగారు రుక్మిణమ్మ (మామిడిపల్లి)



బడియా పల్లవి (బీసీరామచంద్రాపురం)



ఉగ్రపల్లి దేవిక (తాళభద్ర)



మాసుపత్రి వెంకటరావు (కేశుపురం)

కంచిలి: ఇచ్ఛాపురం నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాల్లో జరిగిన పంచాయతీ వార్డుల ఉప ఎన్నికల్లో పది వార్డుల్లోను ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులంతా వైఎస్సార్‌సీపీ మద్దతుదారులేనని స్పష్టమయ్యింది. ఈ నియోజకవర్గంలో మొత్తం 17వార్డులకు ఉప ఎన్నిక జరగడానికి నోటిఫికేషన్ విడుదల చేయగా, కేవలం పది వార్డుల నుంచే నామినేషన్లు దాఖలై, ఆయా అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నియ్యారు. ఇచ్ఛాపురం మండలం కీర్తిపురం పంచాయతీ ఒకటో వార్డు నుంచి మేరుపుల నాగమ్మ, కేశుపురం పంచాయతీ 11వ వార్డు నుంచి మాసుపత్రి వెంకటరావు, కవిటి మండలం జగతి పంచాయతీ నాలుగో వార్డు నుంచి పూడి శాంతిలత, ఆర్.భైరిపురం పంచాయతీ రెండో వార్డు నుంచి పుల్లట రాజేష్, వరక పంచాయతీ ఏడో వార్డు నుంచి బెండి యతీంద్రనాథ్, కంచిలి మండలం మండపల్లి పంచాయతీ ఒకటో వార్డుకు మాదిన ధనుంజయరావు, ముండ్ల పంచాయతీ పరిధి పదో వార్డు నుంచి రష్మిత దేవి ప్రధాన్, సోంపేట మండలం బేసి రామచంద్రాపురం పంచాయతీ ఒకటో వార్డు బడియా పల్లవి, మామిడిపల్లి పంచాయతీ రెండో వార్డు సంగారు రుక్మిణమ్మ, తాళభద్ర పంచాయతీ ఏడో వార్డు నుంచి ఉగ్రపల్లి దేవిక ఏకగ్రీవంగా ఎన్నియ్యారు.

సంతబొమ్మాళిలో ఐదు..



కూరకుల వెంకటేశ్వరి (నర్సాపురం)



కంబాల రాధ (మేఘవరం)



వజ్జల రవణమ్మ (బోరుభద్ర)



కూరాకుల వెంకటరావు (వడ్డీతాండ్ర)



లోకనాథం సరస్వతి (మర్రిపాడు)

సంతబొమ్మాళి: మండలంలో ఐదు వార్డు స్థానాల్లో పార్టీ మద్దతుదారులే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నర్సాపురం పంచాయతీ పదో వార్డు నుంచి కూరకుల వెంకటేశ్వరి, మేఘవరం పంచాయతీ తొమ్మిదో వార్డు నుంచి కంబాల రాధ, వడ్డీతాండ్ర పంచాయతీ తొమ్మిదో వార్డు నుంచి కూరాకుల వెంకట్రావు, బోరుభద్ర పంచాయతీ ఒకటో వార్డు నుంచి వజ్జల రమణమ్మ, మర్రిపాడు నాలుగో వార్డు నుంచి లోకనాథం సరస్వతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మొత్తం పది వార్డుస్థానాలకు నోటిఫికేషన్ వెలువడగా.. సంతబొమ్మాళి పంచాయతీ 12వవార్డు ఎన్నిక వాయిదా పడింది. యామలపేట పంచాయతీకి చెందిన నాలుగు వార్డులు రిజర్వేషన్ సమస్య వల్ల ఎన్నిక జరగలేదు.

మందస మండలంలో



కలిగాన వరప్రసాద్ (మూలిపాడు)



తలగాన నిర్మల (జిల్లుండ)



సంగారు కృష్ణారావు (భేతాళపురం)

మందస: మందస మండలంలో మూడు వార్డు సభ్యుల పదవులకు అధికారులు నోటిఫికేషన్ ఇచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతు అభ్యర్థులు మూడు స్థానాల్లో ఏకగ్రీవంగా విజయం సాధించారు. మూలిపాడు పంచాయతీలోని ఆరో వార్డుకు కలిగాన వరప్రసాద్, జిల్లుండ పంచాయతీలో ఒకటో వార్డుకు తలగాన నిర్మల, భేతాళపురం ఒకటో వార్డులో సంగారు కృష్ణారావు గెలుపొందారు.

వజ్రపుకొత్తూరులో మూడు..



వానపల్లి గోపాలు (రెయ్యిపాడు)



కొల్లి రాధిక (రెయ్యిపాడు)



కర్ని కృష్ణారావు (ఉద్దానం గోపినాథపురం)

వజ్రపుకొత్తూరు: రెయ్యిపాడు, ఉద్దానం గోపినాథపురం పంచాయతీల్లో మూడు వార్డు స్థానాల్లో వైఎస్సార్‌సీపీ మద్దతుదారులే విజయం సాధించారు. వీటిలో రెయ్యిపాడు పంచాయతీ నాలుగో వార్డుకు వానపల్లి గోపాలు, ఏడో వార్డు నుంచి కొల్లి రాధిక ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గోపినాథపురం పంచాయతీ 4వ వార్డుకు ఎన్నిక జరిగింది. ఇక్కడ 125 మంది ఓటర్లు ఉండగా 61 ఓట్లు పోలయ్యాయి. ఇందులో వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థి కర్ని కృష్ణారావుకు 36 ఓట్లు రాగా.. టీడీపీ మద్దతు అభ్యర్థి కర్ని గంగయ్యకు 25 ఓట్లు వచ్చాయి. 11 ఓట్ల మెజార్టీతో కృష్ణారావు గెలుపొందారు.

నందిగాంలో మూడు..



పల్ల క్రిష్ణారావు (సుభద్రాపురం)



పిరియా సూరమ్మ (వల్లభరాయునిపాడు)



పల్లి కుమారి (దిమ్మిడిజోల)

నందిగాం: మండలంలో జరిగిన ఉప ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ హవా కొనసాగింది. ఒక సర్పంచ్ స్థానంతో పాటు మూడు వార్డు సభ్యుల స్థానాలను తన ఖాతాలో వేసుకొని నందిగాం మండలం పార్టీకి కంచుకోట అని నిరూపించుకుంది. అన్నాపురం పంచాయతీ సర్పంచ్‌గా బార్నాన ఇంద్రవేణి 89 ఓట్ల మెజారిటీతో టీడీపీ మద్దతుతో పోటీ చేసిన బార్నాన తిరుపతిరావుపై విజయం సాధించారు. సుభద్రాపురం ఆరు, వల్లభరాయునిపాడు నాలుగు, దిమ్మిడిజోల ఐదో వార్డు స్థానాలకు ఏకగ్రీవంగా పల్ల క్రిష్ణారావు, పిరియా సూరమ్మ, పల్లి కుమారిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

96 ఓట్ల మెజారిటీ..



మెండ పావని (నరసింగపల్లి)

టెక్కలి: నరసింగపల్లి పంచాయతీ ఏడో వార్డుకు జరిగిన ఉప ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బలపరచిన మెండ పావని 96 ఓట్లు మెజారిటీతో విజయం సాధించారు. మొత్తం 156 ఓట్లు పోలవ్వగా.. మెండ పావనికి 124 రాగా.. టీడీపీ మద్దతు అభ్యర్థి సింగుపురం మోహినికి కేవలం 28 ఓట్లు మాత్రమే వచ్చాయి. నాలుగు ఓట్లు చెల్లలేదు.

కోటబొమ్మాళి



అంగ ధనలక్ష్మి (తర్లిపేట)

కోటబొమ్మాళి: తర్లిపేట పంచాయతీ 7వ వార్డు నుంచి వైఎస్సార్‌సీపీ బలపరచిన అభ్యర్థి అంగ ధనలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



విజేతలతో యూవీవీ కార్యవర్గ సభ్యులు

పలాస: నీలావతి గ్రామంలో ఉద్దానం ప్రాంత విద్యాభివృద్ధి వేదిక (యూవీవీ) ఆధ్వర్యంలో గ్రంథాలయ వార్షికోత్సవం సందర్భంగా 'గ్రంథాలయం ఆవశ్యకత'అనే అంశంపై విద్యార్థులకు ఆదివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉద్దానం ప్రాంత గ్రామాల నుంచి మొత్తం 65 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 6, 7 తరగతులకు జరిగిన జూనియర్ విభాగంలో డి.అస్మిత, టి.నవ సాహిత్, పి.చిరంజీవి, జాష్నవి, హిందూలకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ, నగదు, ప్రోత్సాహక బహుమతులు గెలుపొందారు. అలాగే 8, 9, 10 తరగతులకు జరిగిన సీనియర్ విభాగంలో బి.లాస్య, ఎస్.జ్యోష్ణ, జె.హిందూ, కె.అమృత, కె.హాసినిలకు వరుసుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు నగదు బహుమతులతో పాటు మిగతా వారికి ప్రోత్సహకాలు, ప్రశంసాపత్రాలను నిర్వాహకులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పలాస శాఖా గ్రంథాలయ సంచాలకులు రాంబాబు హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. గ్రాంథాలయంలో లైబ్రేరియన్‌గా పనిచేస్తున్న గీతాంజలిని కార్యవర్గ సభ్యులు సన్మానం చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ నిర్మాణ కన్వీనరు కుత్తుం ప్రకాశరావు, యూవీవీ అధ్యక్షుడు ఇసాకోటి జోగారావు, కార్యదర్శి బొడ్డు చిన్నారావు, గ్రంథాలయ నిర్వహణ కమిటీ కన్వీనరు పాలిన కృష్ణారావు, ఉపాధ్యక్షులు పి.గీతమ్మ, యంపల్ల కామేశు, పోతనపల్లి బాలరాజు, జినగ సీతారాం, కుత్తుం వినోద్, ఖగేశ్వరరావు పాల్గొన్నారు.

యువత ఆదర్శం



పనులు పరిశీలిస్తున్న నాయకులు

మందస: గిరిజన గ్రామమైన గంద్రుగాం వద్ద ప్రయాణికుల విశ్రాంతి భవనం (బస్టాండ్) ఉంది. అయితే దీని చుట్టూ పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం పేరుకుపోవడంతో నిరుపయోగంగా మారింది. దీంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు యువకులు ఆదివారం నాగేశ్వర జయరాం ఆధ్వర్యంలో ఈ ప్రాంతాన్ని జేసీబీతో బాగు చేయించారు. బస్టాండ్‌ను శుభ్రపరిచారు. అనతరం మొక్కలు నాటి, అవి పెరగడానికి కంచె ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో యువకులు అగ్గున్న శివకుమార్, సవర శ్రీను, సవర ప్రశాంత్, ఉపాధ్యాయుడు ఎం.డొంబురు తదితరులు పాల్గొన్నారు. అలాగే కొంకడాపుట్టి పంచాయతీలోని కిల్లోయికొత్త వీధి వద్ద నాగేశ్వర జయరాం ఆధ్వర్యంలో ఉచితంగా మంచినీటి సౌకర్యాన్ని ప్రారంభించారు.

ప్రగతి పథంలో రాష్ట్రం



మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు



హాజరైన ముఖ్య నాయకులు

- 'ఏపీకి జగన్ ఎందుకు అవసరం'లో మంత్రి సీదిరి అప్పలరాజు

కాశీబుగ్గ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం ప్రగతిపథంలో దూసుకుపోతోందని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. కాశీబుగ్గలోని టీకేఆర్ కల్యాణ మండపంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్‌కమిటీ, శక్తి కన్వీనర్లతో 'ఏపీకి జగన్ ఎందుకు అవసరం' అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏపీకి జగన్ ఎందుకు అవసరం, వైసీపీ నీడ్స్ జగన్ అంటూ జగనన్న నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ నేడు అభివృద్ధి దిశగా పుంతలు తొక్కుతోందన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 98 శాతం నెరవేర్చి ఇచ్చిన మాటమీద నిలబడిన నాయకుడిగా జగనన్న నిలిచారన్నారు. నేడు భారతదేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటిగా నిలిచిందన్నారు. వ్యాపారాలు, వ్యవసాయ ఉత్పాదకత గణనీయంగా పెరిగాయని చెప్పారు. రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు గతంలో కంటే మెరుగయ్యావన్నారు. 2014లో జరిగిన రాష్ట్ర విభజనతో రాష్ట్రంలో ఎన్నో సవాళ్లు ఎదురయ్యావన్నారు. ఎన్నో కఠినమైన సామాజిక, ఆర్థిక అసమానతలతో రాష్ట్రం కష్టాల్లో కూరుకు పోయిందన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఈ పరిస్థితులు సానుకూలంగా మారకపోగా మరింత దిగజారినట్టు పేర్కొన్నారు. ఇవన్నీ ప్రత్యక్షంగా చూసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మార్పు తేవాలనే సంకల్పంతో 2018లో చారిత్రాత్మక పాదయాత్రకు శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సాగిన పాదయాత్రలో దారి పొడవునా ప్రజలు కష్టాలను తెలుసుకోవడంతో పాటు వారు కోరుకుంటున్నవి ఏమిటో అవగాహన తెచ్చుకున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో సైతం ఆయననే గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు, ఎంపీపీ డొక్కరి దానయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ఉంగ సాయికృష్ణ, పార్టీ జిల్లా సాంస్కృతిక అధ్యక్షుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, పలాస, మందస మండలాల పార్టీ అధ్యక్షులు పైల వెంకటరావు, అగ్గున సూర్యారావు, నాయకులు చింతాడ గణపతి, దువ్వాడ రవి, వడ్డి కరుణాకర్, బత్తిని లక్ష్మణ్, దువ్వాడ మధు, బోర క్రిష్ణారావు, డబ్బీరు భవానీ శంకర్, మీసాల సురేష్, బోర చంద్రకళ, తామాడ సరస్వతి ఉన్నారు.

స్నేహితులకు అండగా..



సంతబొమ్మాళి: ఆటోను ప్రారంభిస్తున్న పూర్వ విద్యార్థులు

సంతబొమ్మాళి: బోరుభద్ర హైస్కూల్‌లో చదువుకున్న 2000–01 పదో తరగతి పూర్వ విద్యార్థులు స్నేహితులకు ఆర్థికసాయం చేసి అండగా నిలిచారు. బోరుభద్ర పాల పోలమతల్లి అవరణలో పూర్వ విద్యార్థి బరిటి మల్లేశ్వరరావుకు రూ. 40 వేలు విలువ కలిగిన ఆటోను, మరో స్నేహితుడు కుమ్మరి పోలారావు ఇటీవల చనిపోవడంతో అతని కుటుంబానికి రూ. 10 వేలు ఆర్థిక సాయాన్ని ఆదివారం అందజేశారు.


చిన్నారి వైద్యానికి..



చిన్నారికి సాయాన్ని అందజేస్తున్న సంఘ సభ్యులు

ఇచ్ఛాపురం రూరల్: కవిటి మండలం ప్రగడపుట్టుగ గ్రామానికి చెందిన చిన్నారి యాండ్రాపు ఆధ్య హెచ్ఎల్‌హెచ్ అనే వ్యాధితో బాధపడుతూ చికిత్సలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న కేశుపురం గ్రామానికి చెందిన కాళీమాత సేవా సమితి స్పందించి పాతిక వేల రూపాయలను సమకూర్చింది. ఈ మొత్తాన్ని సమితి సభ్యులు ఆదివారం విశాఖలోని ఆస్పత్రికి వెళ్లి చిన్నారికి అందజేసి వైద్యం కోసం ఖర్చు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు మర్ల శ్రీను, నూరు పురుషోత్తం, సత్యన్నారాయణ, పిలక భాస్కర్ పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణంతో పలు గ్రామాలకు రోడ్డు సౌకర్యం



బ్రిడ్జి పనులు పరిశీలిస్తున్న నాయకులు

మందస: ఉద్దాన ప్రాంతమైన లోహరిబంద జంక్షన్ వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జితో పలు గ్రామాలకు రహదారి సౌకర్యం కలగనుందని ఎంపీపీ డొక్కరి దానయ్య, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన జిల్లా ప్రధాన కార్యదర్శి రాపాక శేషగిరిరావు అన్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులను ఆదివారం పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణంతో ఆరు గ్రామాలకు రోడ్డు సౌకర్యం కలుగుతుందని, అలాగే మందస మండల కేంద్రానికి గల రహదారికి కనెక్ట్ అవుతుందన్నారు. ఎన్నో ఏళ్లుగా వేధిస్తున్న సమస్య వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిష్కారమవుతోందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాపాక జానకమ్మ, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజినీర్ కణితి కృష్ణారావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లి తేజేశ్వరరావు, అందాల సోమయ్య, అప్పారావు, బద్రి కూర్మారావు ఉన్నారు.

స్నానఘాట్ పనుల పరిశీలన



పనులు పరిశీలిస్తున్న నాయకులు

ఇచ్ఛాపురం రూరల్: గ్రామాభివృద్ధికి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. మశాఖపురం గ్రామంలోని బాహుదానది వద్ద గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.4 లక్షలతో నిర్మిస్తున్న స్నాన ఘాట్ పనులను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పంచాయతీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేయూతనందిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దక్కత నూకయ్యరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రంగాల జానీ, జి.చిరంజీవి, ఉప సర్పంచ్ ఆశి మాధవరావురెడ్డి, ఆశి దాలయ్యరెడ్డి, ఉప్పాడ రాజారెడ్డి పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలనలోనే అభివృద్ధి



రాగుపురంలో సామాజిక మండపాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ

కంచిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలోనే అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ. మూడు లక్షలతో మఠం సరియాపల్లి పంచాయతీ రాగుపురం గ్రామంలో నిర్మించిన సామాజిక మండపాన్ని, పురుషోత్తపురం పంచాయతీ బురదపాడులో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. ఐదు లక్షలతో నిర్మించిన సామాజిక మండపాన్ని ఆదివారం ప్రారంభించారు. ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డు కేశవపాత్రో, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, మండల జేసీఎస్ అధ్యక్షుడు, మఠం సరియాపల్లి సర్పంచ్ కొణపల సురేష్, పురుషోత్తపురం సర్పంచ్ పైల తులసి, ఎంపీటీసీ సభ్యుడు బొండాడ వైకుంతరావు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

రాజీవ్‌గాంధీకి ఘనంగా నివాళి

కాశీబుగ్గ: భారతరత్న.. భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్‌గాంధీ సేవలు శ్లాఘనీయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి బస్‌స్టేషన్ వద్ద ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద ఆయన జన్మదిన వేడుకలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్య నిపుణుడు డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు, పీసీసీ సభ్యుడు తంగుడు వీరరాజు, డీసీసీ ప్రతినిధి తెంబూరు మధుసూదనరావు, పలాస మండల పార్టీ అధ్యక్షుడు శ్యామలరావు పాల్గొన్నారు.

రోటరీ సేవలు విస్తతం

సోంపేట: రోటరీ క్లబ్ ద్వారా సేవలు విస్తతం చేస్తామని రోటరీ గవర్నర్ ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. సోంపేట శ్రీశయన వీధిలోని ప్రాథమికోన్నత పాఠశాలకు సోంపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్రాజెక్టును ఆదివారం ప్రారంభించారు. రోటరీ సేవలను వివరించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ప్రధానోపాధ్యాయిని నిర్మలకుమారి, సోంపేట రోటరీ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దుద్ది శ్రీనివాసరావు, పి.వి.కృష్ణారావు, ఎంపీటీసీ సభ్యుడు పొడుగు కామేష్ పాల్గొన్నారు.

హరిపురంలో వైద్య శిబిరం రేపు

మందస: హరిపురంలో ఈనెల 22వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు ఆదివారం తెలిపారు. జెమ్స్ ఆస్పత్రి (రాగోలు) ఆధ్వర్యంలో క్యాన్సర్, కిడ్నీ, గుండె, కీళ్ల సమస్యలతో పాటు సాధారణ వ్యాధుల పరీక్షలు నిర్వహించనున్నారు. ధన్వంతరి మెడికల్, డాక్టర్స్ ప్లాజా వద్ద ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరగనున్న శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

షిర్డీసాయి ట్రస్టు ఆర్థిక సాయం

టెక్కలి: కె.కొత్తూరుకు చెందిన పిట్ట రమేష్ ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబానికి టెక్కలికి చెందిన షిర్డీసాయి ట్రస్టు ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం సమకూర్చింది. ఈ మొత్తాన్ని సర్పంచ్ ఎం.శంకర్ చేతుల మీదుగా మృతుడి తల్లికి ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ డి.రమేష్‌రెడ్డి, వార్డు సభ్యుడు జె.సత్యం ఉన్నారు.

ఆదిత్యలో పుస్తకావిష్కరణ

టెక్కలి: టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాలకు చెందిన ప్రొఫెసర్ జి.వాసంతి రచించిన 'కాన్సెప్ట్ ఆఫ్ ఇంజినీరింగ్ మేథమెటిక్స్' అనే పుస్తకాన్ని కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాంకేతిక విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపయోగకరంగా ఉండే విధంగా పుస్తకాలను రచించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, అధ్యాపకులు శాంతికుమార్ ఉన్నారు.